RNI No.: TELTEL/2023/90269

# తెలంగాణ షాన్

ప్రతి పదం ప్రజల పక్షం

తెలుగు దిన పత్రిక

TELANGANA SHAAN

Telugu Daily

Malkajgiri | Volume: 3 | Issue: 38 | Wednesday, May 14, 2025 | Editor: RAMANCHARLA SRIKANTH | Pages: 4 | Rs. 4/-

మల్కాజ్గిరి | సంపుటి: 3 | సంచిక: 38 | బుధవారం, మే 14, 2025 | ఎడిటర్: రామన్‌చర్ల శ్రీకాంత్ | పేజీలు : 4 | వెల : రూ.4 /-

విలేకరులు కావలెను

తెలంగాణ షాన్

తెలుగు దినపత్రిక

నందు రెండు తెలుగు రాష్ట్రాలలో

జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు

నియోజకవర్గ ఇన్చఛార్జ్‌లు

మండలాల వారిగా విలేకరులు కావలెను

ఆసక్తి గల యువతీ యువకులు

సంప్రదించవలసిన మొబైల్ నెంబర్: 99637 08331

## మన సైన్యం పరాక్రమం భావితరాలకు గొప్ప ప్రేరణ: మోదీ



**అడంపూర్:** భారత్ మూడు విధానాలకు సిద్ధమైందని.. ఉగ్రదాడి జరిగితే నచ్చిన సమయంలో నచ్చినట్లు భారత్ దాడి చేస్తామని.. ఉగ్రవాదులు, ఉగ్రవాదానికి మద్దతిచ్చే వారిని వేర్వేరుగా చూడమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మంగళవారం అండంపూర్‌లో అపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న భారత సైనికులను ఆయన కలిసి ప్రశంసించారు. అనంతరం ఆయన.. 'భారత మాతాకీ జై'.. 'పందేమాతం' నినాదాలతో ప్రసంగం ప్రారంభించారు. "మన సైనికులు యుద్ధక్షేత్రంలోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశారు. భారత్ మాతాకీ జై నినాదం శత్రువుల చెవుల్లో గింగిరాలు తిరుగుతోంది" అని పేర్కొన్నారు. త్రివిధదళాలు ఎవరి బాధ్యత వారు అద్భుతంగా నిర్వహించారని.. వాయుసేన పాక్‌లోకి చొచ్చుకెళ్లి దాడులు చేసిందని అన్నారు. ఆపరేషన్ సిందూర్. భారత్–పాక్ మధ్య కొత్త ప్రమాణాలు నిర్దేశించిందని మోదీ స్పష్టం చేశారు. ఉగ్రవాదం అంతం చేస్తామంటూ మన సైన్యం శపథం చేసిందని తెలిపారు. మన సైన్యం చూపిన శక్తిసామర్థ్యాలను ఎంత ప్రశంసించినా తక్కువే అని, అది చూసి తన జన్మ ధన్యమైంది వెల్లడించారు.. మన సైన్యం శక్తి సామర్థ్యాలు భావితరాలకు గొప్ప ప్రేరణ అని.. ఈ వీర భూమి నుంచి వీర సైనికులందరికీ సెల్యూట్ చేస్తున్నా అని తెలిపారు. మన సైనికుల వల్ల ఆపరేషన్ సిందూర్ నినాదం ప్రపంచమంతా మార్మోగుతుందని.. ప్రతీ భారతీయుడు సైన్యానికి మద్దతుగా నిలబడ్డాడు, కృతజ్ఞతలు చెబుతున్నాడని స్పష్టం చేశారు. భారత సైన్యం భారత సరిహద్దుల రక్షణకు ఇనుపగోడలా నిలబడి పాక్‌ను ఉక్కిరిబిక్కిరి చేసిందని ప్రధాని పేర్కొన్నారు. బిఎస్ఎఫ్, ఇతర పారామిలిటరీ దళాలు సరిహద్దుల్లో అద్భుత పనితీరు చూపించాయని కొనియాడారు. మన సైనిక స్థావరాలు, ఇతర సైనిక వ్యవస్థల సమీపంలోకి కూడా పాక్ రాలేకపోయిందని.. మళ్లీ ఉగ్రదాడి జరిగితే భారత్ సమాధానం ఎలా ఉంటుందో పాక్‌కు అర్థమైందని పేర్కొన్నారు.

## ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న సైనికులతో ప్రధాని మోడీ



**అడంపూర్:** ఆపరేషన్ సిందూర్ లో పాల్గొన్న భారత సైనికులను ప్రధాని మోడీ కలిశారు. మంగళవారం ఉదయం ప్రధాని పంజాబ్‌లోని అడంపూర్ వైమానిక స్థావరాన్ని సందర్శించారు. అనంతరం ఆపరేషన్‌లో పాల్గొన్న సైనిక సిబ్బందితో ప్రధాని మాట్లాడారు. అడంపూర్ వైమానిక స్థావరాన్ని సందర్శించిన సందర్భంగా మోడీకి వైమానిక దళ అధికారులు ఆపరేషన్ గురించి వివరించినట్లు తెలుస్తోంది. మే 7వ తేది ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రవాద శిబిరాలపై భారత సాయుధ దళాలు వైమానిక దాడులు నిర్వహించి సంగతి తెలిసిందే. తర్వాత భారత్–పాకిస్తాన్ మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. ఆ తర్వాత మే 10న రెండు దేశాలు తదుప సైనిక చర్యలను నిలిపివేయడానికి అంగీకరించాయి. అయితే, ఆపరేష సిందూర్ ఇంకా ముగియలేదని, ఇది కేవలం విరామం మాత్రమేనని. భవిష్యత్తులో తీసుకునే ఏ చర్య అయినా పూర్తిగా పాకిస్తాన్ ప్రవర్తనపై ఆధారపడి ఉంటుందని భారత్ హెచ్చరించింది.

## ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిగా సందీప్ సుల్తానియా



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి గా సీనియర్ ఐఏఎస్ అధికారి సందీప్ కుమార్ సుల్తానియా నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత నుంచి ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిగా కె. రామకృష్ణారావు కొనసాగుతుండగా.. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రిటైర్మెంట్ అయ్యారు. ఆమె స్థానంలో కె. రామకృష్ణారావు సీఎస్‌గా నియమితులవడంతో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి స్థానం ఖాళీ అయ్యింది. దీనితో తాజా పరిస్థితుల నేపథ్యంలో ఆ పదవిలోకి సందీప్ కుమార్ సుల్తానియాను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది ప్రభుత్వం. కాగా ఆర్థిక కార్యదర్శిగా నియమితులైన సందీప్ కుమార్ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కను మర్యాద పూర్వకంగా కలిశారు.

## ఉగ్రవాదాన్ని అంతం చేసే హక్కు భారత్‌కు ఉంది: రణధీర్



**న్యూఢిల్లీ:** అణుయుద్ధంగా మారుతుందని ట్రంప్ చెప్పిన మాటలను భారత్ కొట్టిపారేసింది. పూర్తి సంప్రదాయ రీతిలోనే భారత సైనిక చర్య జరిగిందని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ అన్నారు. పాక్ నేషనల్ కమాండ్ అథారిటీ 10న భేటీ అవుతుందని వార్తలు వచ్చాయని.. కానీ ఎలాంటి సమావేశం జరగలేదని పాక్ విదేశాంగ మంత్రి చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సైనిక చర్యలో అణు కోణం లేదని పాక్ విదేశాంగ మంత్రే ఖండించారని ఆయన అన్నారు. భారత్‌తో ప్రపంచ దేశాలు జరిపిన సంప్రదింపుల్లో మన వైఖరి స్పష్టం చేశామని తెలిపారు. అణ్వాయుధ బూచితో ఉగ్రవాదాన్ని పెంచడానికి అంగీకరించబోమని స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు. ఈ బెదిరింపులకు తలొగ్గితే మీ ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి వస్తుందని చెప్పామన్నారు. భారత్‌ను.. ఉగ్రవాద బాధితురాలిగా ప్రపంచం గుర్తించిందని తెలిపారు. పహల్గాం దాడితో పాక్‌ను ఉగ్రవాద మద్దతు దేశంగా ప్రపంచం గుర్తించిందని అన్నారు. పహల్గాం దాడి తర్వాత ప్రపంచదేశాల దీన్ని ధృవీకరించారని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు భారత్‌కు సంపూర్ణ హక్కు ఉందన్నారు.

**భారత్ దాడుల తర్వాత పాక్ కుదేలైంది**

పాక్ పెంచిన ఉగ్రవాదం అన్ని దేశాల్లోని అమాయకులను బలితీసుకుందని రణధీర్ అన్నారు. "ఆపరేషన్ సింధూర్ తర్వాత మారిన పరిస్థితులకు అనుగుణంగానే చర్చలు. ముజఫరాబాద్, బహావల్‌పూర్, మురిద్కేల్లో ఉగ్రస్థావరాలు నేలమట్టం చేశాం. పాక్ సైనిక సామర్థ్యాన్ని భారత్ నిర్వీర్యం చేసింది. పాక్‌లోని ప్రధాన వైమానిక స్థావరాలను వాడలేని పరిస్థితి కల్పించాం. పాక్.. ఈ వైఫల్యాలను విజయాలుగా చెప్పాలనుకుంటే స్వాగతిస్తున్నాం. కాల్పుల విరమణకు ఎవరు ఎవరికి ఫోన్ చేశారనేది ప్రపంచం గుర్తించింది. ఈ నెల 9 రాత్రి వరకు భారీగా దాడులు చేస్తామని పాక్ బెదిరించింది. ఈ నెల 10న ఉదయం భారత్ చేసిన దాడులతో పాక్ సైన్యం బిక్కచచ్చిపోయింది. భారత్ చేసిన దాడుల తర్వాత పాక్ స్వరంలో మార్పు వచ్చింది. కాల్పుల విరమణ అవగాహనకు పాక్ డిజిఎంవో ముందుకొచ్చారు. అప్పటికీ, ఇప్పటికీ.. భారత్ వైఖరిలో ఎలాంటి మార్పు లేదు. మార్పు వచ్చింది పాక్‌లోనే పాక్ వైమానిక స్థావరాలు ధ్వంసం చేశాక పాక్ కాళ్ల బేరానికి వచ్చింది. ఇవన్నీ చూస్తే.. కాల్పుల విరమణ ప్రతిపాదన గురించి చెప్పనవసరం లేదు. ఉపగ్రహ చిత్రాలు ఇప్పుడందరికీ అందుబాటులో ఉన్నాయి. పాక్ అబద్ధపు ప్రచారం వెనుక వాస్తవ పరిస్థితి అందరూ చూడవచ్చు. భారత్ దాడులతో పాక్ ఎలా కుదేలైందో పరిశీలించవచ్చు" అని పేర్కొన్నారు.

## రేవంత్ రెడ్డితో నలుగురు సమాచార ఆర్టీఐ కమిషనర్ల భేటీ



**హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నలుగురు సమాచార ఆర్టీఐ కమిషనర్లు భేటీ అయ్యారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం జూబ్లీహిల్స్ నివాసంలో సిఎం రేవంత్ రెడ్డిని వారు కుటుంబ సమేతంగా కలిశారు. నూతన సమాచార కమిషనర్లు పివి శ్రీనివాసరావు, బోరెడ్డి అయోధ్యరెడ్డి, దేశాల భూపాల్, మొహిసినా పర్వీన్‌లు సిఎం రేవంత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఎంకు శాలువలు కప్పి వారు పుష్పగుచ్చం అందజేశారు. కాగా, గత కొన్నేళ్లుగా ఆర్టీఐ కమిషనర్ పదవులు ఖాళీగా ఉండటంతో, పౌరులకు సమయానికి సమాచారం లభించడంలో జాప్యం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నూతనంగా నియామకాలు చేపట్టడంతో పౌర హక్కుల పరిరక్షణలో కీలక ముందడుగు పడింది. ప్రస్తుతం నియమితులైన కమిషనర్లు వేర్వేరు రంగాల్లో అనుభవం కలిగి ఉన్నవారు. వారి అనుభవం సమాచార హక్కు అమలులో నాణ్యతను మెరుగు పరచడానికి తోడ్పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

## జమ్ముకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్.. ముగ్గురు ఉగ్రవాదులు హతం




**శ్రీనగర్:** పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత భారత సైన్యం ఉగ్రవాదులను మట్టుపెట్టే పనిలో పడింది. ఈ క్రమంలోనే ఆపరేషన్ సింధూర్ నిర్వహించి.. పాకిస్థాన్, పిఒకెలలోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడి చేసింది. మరోవైపు భద్రతా బలగాలు భారత్‌లో తలదాచుకున్న ఉగ్రవాదలను అంతం చేస్తున్నారు. తాజాగా జమ్ముకశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. షోపియాన్ ప్రాంతంలో జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో లష్కరే తోయిబాకు చెందిన ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టారు. ఈ ఘటనలో మరో ఇద్దరు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్నారు. తొలుత కుల్గాం ప్రాంతంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య కాల్పులు ప్రారంభమయ్యాయి. అవి అలా పెరుగుతు పోషియాన్ వరకూ విస్తరించాయి. ఉగ్రవాదలను హతం చేసేందుకు ఆర్మీ, పారామిలిటరీ బలగాలు కొన్ని గంటలుగా కృషి చేస్తున్నాయి.

## ఈ నెలాఖరుకు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాం: నిమ్మల



అమరావతి: వేల కోట్లు పెట్టి ప్రాజెక్టులు నిర్మిస్తే, వైసిపి ప్రభుత్వం మెయింటెన్స్ కూడా లేకుండా గాలికొదిలేసిందని ఎపి మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. ఇరిగేషన్ పనుల మరమ్మత్తుల కోసం సిఎం చంద్రబాబు నాయుడు రూ.344 కోట్లు నిధులు మంజూరు చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో రూ.10 లక్షల లోపు ఉన్న పనులను చేపట్టాలని సూచించారు. పూడికతీత, గుర్రపుడెక్క తొలగింపు కోసం టెండర్లు ఆహ్వానించామని, షార్ట్ టెండర్లు పిలవాలని అన్నారు. ఈ నెలాఖరుకు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామని నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

## శంషాబాద్‌లో ఉగ్రవాది.. వీడియోని నమ్మవద్దు.. : టిజిసిఎస్‌బి



**హైదరాబాద్:** సోషల్‌మీడియాలో పలు ఫేక్ వీడియోలు వైరల్ కావడం సాధారణం. అయితే ఆ వీడియోలు కొన్ని ప్రజల్ని భయాందోళనకు గురి చేస్తాయి. తాజాగా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఓ ఉగ్రవాది పట్టుబడ్డాడు అంటూ సోషల్‌మీడియాలో ఓ వీడియో చక్కర్లు కొడుతోంది. అయితే ఆ వీడియోని నమ్మవద్దు అంటూ.. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు తెలిపారు. ఇది ఫేక్ వీడియో అని నిర్ధారించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో మాక్ డ్రిల్ సందర్భంగా తీసిన వీడియోని సోషల్‌మీడియాలో వైరల్ చేస్తున్నారని అన్నారు. నకిలీ వీడియోలను నమ్మొద్దు అంటూ ప్రజలను విజ్ఞప్తి చేశారు. తప్పుడు వీడియోలను ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# తెలంగాణ షాన్

## సంపాదకీయం

### అరుదైన గొప్ప సినిమా 'ఫూలే'.....

'ఫూలే' అరుదైన గొప్ప చిత్రం. సెన్సార్ వారు మోకాలడ్డినా, పరిమిత థియేటర్లు లభించినా ఆ సినిమా విజయయాత్రను అడ్డుకోవడం అసాధ్యం. చరిత్రను కలుషితం చేసే, వక్రీకరించే సినిమాల పరం పర సాగుతున్న దశలో 'ఫూలే' గొప్ప ఉపశమనం. కాచిగూడ చౌరస్తాలోని ఐనాక్స్‌లో సినిమా చూసినప్పుడు నాకు ఒక సంతోషదాయక అనుభవం ఎదురైంది. సినిమా ముగిసి దర్శకుడు అనంత్ మహాదేవన్ పేరు తెరపై కనబడగానే ప్రేక్షకులు చప్పట్లు చరిచారు. హీరో ప్రవేశానికి, అతని స్టంట్లకు చప్పట్లు కొట్టొచ్చు. కాని సినిమాను ఆసాంతం నిశ్శబ్దంగా చూసిన ప్రేక్షకులు ముగింపులో చప్పట్లు చరచడం చాలా అరుదు. అలాంటి అరుదైన స్పందనకు కారణం ఫూలే దంపతుల పోరాటం. ఆ పోరాటాన్ని చక్కగా తెరకెక్కించింది, అనంత్ మహదేవన్, ఆయన టీమ్. 'మహాత్మా ఫూలే' పేర 1954లో మరాఠీలో ఒక బ్లాక్ అండ్ వైట్ చిత్రం విడుదలైంది. దాన్ని హిందీలోకి కూడా డబ్ చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేదర్కర్ చేసిన రచన ఆధారంగా, ప్రహ్లాద్ కేశవ్ ఆత్రే దర్శకత్వంలో ఆ చిత్రాన్ని నిర్మించారు. 1955లో ఆ మరాఠీ చిత్రానికి రెండవ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో రజత పథకం లభించింది. తెలుగులో ఇప్పటిదాకా ఫూలేపై ఒక చిత్రం కూడా రాలేదు. చిత్రాల మాట అలా ఉంచి, ఫూలే రచనలు కూడా వందేళ్లు దాటాకే తెలుగు పాఠకులకు అందుబాటు లోకి వచ్చాయి. మరాఠీ సినిమా 'మహాత్మా ఫూలే కు' నేటి 'ఫూలే' చిత్రానికి ఒక తేడా కన్పిస్తుంది. సినిమా పేరుతోనే ఆ తేడా స్ఫురిస్తుంది. మరాఠీ చిత్రంలో జోతిరావుది ప్రధానపాత్ర. నేటి 'ఫూలే' చిత్రంలో దంపతులిద్దరిదీ సమాన భాగస్వామ్యం. నిజానికి సావిత్రిబాయికి రవ్వంత ఎక్కువ ప్రాధాన్యతనిచ్చారు. అనంత్ మహదేవన్ స్త్రీ విద్య పట్ల ఫూలే దంపతుల దృఢనిశ్చయాన్ని, తెగువను చక్కగా చూపారు. జోతిరావు ఫూలే 1890లో మరణించారు. దానికి ముందే పక్షవాతం వల్ల ఆయన కుడికాలు, కుడిచేయి చచ్చుబడ్డాయి. ఆదశ నుండి తాను చనిపోయే దాక సావిత్రి బాయి సత్యశోధక్ సమాజ్ బాధ్యతలను చేపట్టారు. 1887లో సావిత్రిబాయి చనిపోయారు. ఆమె కవయిత్రి కూడా. భర్త ఆశయాలను ఆమె పాటలుగా రాయడమే గాదు. కళాకారుల బృందాలను నియమించి మహారాష్ట్ర అంతటా పాడించారు. 19వ శతాబ్ధంలో మహిళలు ఇంటి నుండి బయటికి అడుగుపెట్టడమే పాపంగా భావించే వారు ఆ రోజుల్లో సావిత్రిబాయి, ఆమె స్నేహితురాలు ఫాతిమా చూపిన ధైర్యం అసమానం. మహిళల అణిచివేత హిందువుల్లోనే కాదు ముస్లింల్లో కూడా ఉందని, మతపెద్దలు ఆచరణలో ఖురాన్ బోధనలను వక్రీకరిస్తున్నారని చూపెట్టడంలో దర్శకుడు మెలుకువ చూపాడు. ఫూలే స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వామి కాలేదన్న విమర్శకు కూడా దర్శకుడు తగిన విధంగా సమాధానం ఇచ్చాడు. విద్య విషయంలో సైతం బ్రిటిష్ పాలకుల చిత్తశుద్ధిపై ఫూలేకు పెద్ద నమ్మకం లేవు. వారు భారతదేశాన్ని దోచుకోవడానికి వచ్చారని సినిమాలో చాలాసార్లు ఫూలే చేత చెప్పించారు. అయితే తన మొదటి పుస్తకం గులాంగిరి రాసేనాటికి సామ్రాజ్యవాదుల ఎత్తుగడల పట్ల ఆయనకు అంత స్పష్టమైన అవగాహన ఉన్నట్లు అనిపించదు. విద్యారంగంలో చేపట్టాల్సిన మార్పుల పై హంటర్ కమిషన్‌కు తాను సమర్పించిన నివేదికను బ్రిటిష్ ప్రభుత్వం పట్టించుకోదు. ఆ సందర్భంగా ఫూలే బ్రిటిష్ పాలకులపై విమర్శలు కురిపిస్తాడు. వందేళ్లుగా నెలకొన్న బ్రిటిష్ దాస్యం కంటే ఎన్నో వందల ఏళ్ల ముందు నుండి నెలకొన్న శూద్రుల దాస్యంపై తాను పోరాడుతున్నాని ఫూలే చెప్తారు. ఫూలేను నాస్తికుడని చెప్పలేము. అదే మాట సావిత్రిబాయి చేత చెప్పిస్తాడు దర్శకుడు. "గులాంగిరి" ముగింపులో ఫూలే ఈ ప్రశ్నను తానే లేవనెత్తుతారు. సర్వశక్తిమంతుడు, దయామయుడైన భగవంతుడు ఎందుకు ఇంత అసమానతలతో కూడిన ప్రపంచాన్ని సృష్టించాడన్న ప్రశ్నకు, తాను ఇప్పుడు జవాబు చెప్పలేనంటూ ఫూలే పుస్తకం ముగించారు. అయితే దేవుడికి భక్తుడికి మధ్య బ్రాహ్మణుడు ఎందుకు? అన్న ప్రశ్న మాత్రం లేవనెత్తారు. ఫూలే ఆంగ్లేయుల ఏజెంట్ అని, శూద్రులకు ఆంగ్లభాష నేర్పించి సంస్కృతానికి ప్రమాదం తెచ్చి పెడుతున్నారని బ్రాహ్మణులు వాపోతారు ఒక సన్నివేశంలో సావిత్రిబాయి ఎవరైనా డాక్టర్, ఇంజనీర్ కావాలంటే సంస్కృత భాషతో సాధ్యమౌతుందా అని ప్రశ్నిస్తుంది. జోతిబా సంస్కృత భాషను పరాయిభాషగా భావించాడు. సాధారణ జనం మాట్లాడుకునే భాషలోను అదే పద్ధతిలోనే రాయాలనీ చెప్పారు. తన పేరును రాసినప్పుడు 'జో' కు 'య' ఒత్తును తొలగించారు. సాధారణ ప్రజలు 'జో' కు 'య' ఒత్తు జోడించి పలుక లేరు. వారు జోతి అనే పిలుస్తారు. కనుక తన పేరు నుండి 'య' ఒత్తును తొలగిస్తున్నట్లు ప్రకటించారు. ఇంగ్లీషులో సింపుల్ గా 'జెఓటిఐ' అని రాసుకున్నారు. అలా చూస్తే తెలుగులో వ్యవహారిక భాషా ఉద్యమానికి ఆద్యుడు గిడుగు రామ్మూర్తి, కాగా మరాఠీలో ఆ పని ఆయనకంటే ముందే ఫూలే చేపట్టారు.పురోహితుడు లేకుండా జరిగే పెళ్లిపై బ్రాహ్మణులు భౌతిక దాడి చేస్తారు. ఫూలే జోక్యం చేసుకొని పిటీషన్‌దారు న్యాయవాదిని "మీరు రోజూ గడ్డం చేసుకుంటారు. గడ్డం మీరే చేసు కున్నారు సరే, ఆ డబ్బు సాంప్రదాయం ప్రకారం క్షురకులకు ఇస్తున్నారా?" అని ప్రశ్నిస్తారు. ఆ ప్రశ్న విన్న న్యాయమూర్తి కేసు కొట్టేస్తాడు. బ్రాహ్మణుల తరపు వాదనలు అపహాస్యంగా ఉన్నాయని వ్యాఖ్యానిస్తారు. రాజ్యాంగం ప్రకారం షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చిన వారిని ఇప్పుడు దళితులని అంటున్నారు. ఫూలే తన రచనల్లో శూద్రులు, అతిశూద్రులు అన్నారు. సినిమాలో మాత్రం సావిత్రిబాయి సోదరులందరూ దళితులే అని అన్నట్లు చెప్పారు. దళితులు అన్న పదం షెడ్యూల్డ్ కులాల వారికి స్థిరపడక ముందు ఆధునిక భారతదేశంలో దళితులు అన్న పదంపై గందరగోళం ఉండేవి. అంబేద్కర్ అనుయాయులమని చెప్పుకునేవారు తరచూ ఒక గందరగోళాన్ని ప్రదర్శిస్తుంటారు.

# భూగర్భ నీటి మట్టం పెరగాలంటే వర్షపు నీటిని ఇంకుడు గుంతల్లో నింపాలి

**కుత్బుల్లాపూర్ మే 13 తెలంగాణ షాన్ ప్రతినిధి జెమిని నాగరాజు గౌడ్**



20 సంవత్సరాల క్రితం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం కాలనీ తన ఇంటిలోని ఇంకుడు గుంతను పునః నిర్మాణం లో భాగంగా ఇసుక, కంకరతోనింపుతున్న రవీందర్ ముదిరాజ్ భవిష్యత్తులో వర్షపు నీరే జీవనాధారం కావున ఇంకుడు గుంత ఉంటేనే రిజిస్ట్రేషన్ చేసే విధంగా సంబంధిత శాఖకు ఆదేశాలు ఇవ్వండి లేఔట్ లు చేసేవారు తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేస్తేనే వారికి హెచ్‌ఎండిఏ అనుమతి ఇవ్వాలని సామాజిక,పర్యావరణ రక్షకుడు కోలా రవీందర్ ముదిరాజ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో 3000 అడుగులు వేసిన మూడు చుక్కల నీరు రాని పరిస్థితి కలుగుతుందని కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ఉన్న చెరువుల పూడికలు తీసి లోతు పెంచాలని, ఇంకుడు గుంత ఉంటేనే మెట్రో వాటర్ వర్క్స్ శాఖ నీరు పంపే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలి,తదుపరి ప్రతి ఒక్కరు కూడా ఇంకుడు గుంత తీసే విధంగా అవగాహన కల్పించాలని రవీందర్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఇంట్లో ఇంకుడు గుంతలు పునరుద్ధరిస్తున్న పర్యావరణ ప్రేమికుడు సామాజిక కార్యకర్త కోలా రవీంద్ర ముదిరాజ్ తన ఇంట్లో 20 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన నూతనంగా కంకర ఇసుకతో పునః నిర్మాణం చేసి ఆదర్శనంగా నిలిచారు.. ఈ సందర్భంగా రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ నగరం అంతా సీసీ రోడ్లు మయం వర్షం పడితే భూమిలోకి నీరు పోయే పరిస్థితి లేదు కావున ఉన్న చెరువులు కొన్ని మాయమైన వున్నా చెరువులలో ప్లాస్టిక్ చేరి వర్షపు నీరు ఇంకాకుండా గిన్నెలా ఉన్నా చెరువులలో ఉన్న పూడికను తొలగించి లోతు చేసినట్లయితే భూగర్భ జలాలు పెరుగుతాయని,మరియు ఇళ్ల రిజిస్ట్రేషన్, ప్లాట్ల రిజిస్ట్రేషన్ కానీ ఇంకుడు గుంతలు ఉంటేనే రిజిస్ట్రేషన్ చేసే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులను సవరించాలని నూతనంగా ప్లాటింగ్ చేసేవారు తప్పనిసరిగా ఇంకుడు గుంత ఉంటేనే లేవటకు హెచ్‌ఎండిఏ అనుమతి ఇవ్వాలని ఆయన అన్నారు. సామజిక బాధ్యతగా ఇంకుడు గుంతలు నిర్మాణచేయాలి: రవీందర్ ముదిరాజ్

ఇంకుడు గుంతల నిర్మాణ కార్యక్రమాన్ని వ్యక్తి గతంగానే కాకుండా సామాజిక పరంగా కూడా భారీ ఎత్తున చేపట్ట గలిగితే సరైన ప్రతి ఫలము పొందగలరని,.వర్షపునీటిని వృథాగా పోనీయకుండా ఎక్కడికక్కడ ఆ జలాలను ఇంకుడు గుంతల లోనికి చేర్చగలిగితే భూగర్భ జల మట్టం పెరగడానికి ఎంతగానో దోహదపడతాయని రవీందర్ ముదిరాజ్ అన్నారు.. ఆరుబయట, ఇళ్ల ప్రహరీ లోపల, బోర్ల చుట్టు పక్కల ఇంకుడు గుంటల నిర్మాణం చేపడితే భూగర్భ జలం పెరుగుతుంది. ఏటేటా తగ్గిపోతున్న భూగర్భ జలమట్టం వృద్ధికి ఇంకుడు గుంటలే శరణ్యం. వీటి నిర్మాణానికి చాలా తక్కువ ఖర్చు అవుతుంది. వీటిని నిర్మించి వృథా నీటిని వాటిలోకి పంపించడం ద్వారా ఆ ప్రాంతాల్లో భూగర్భ జలమట్టం పెంపొందించుకోవచ్చు. ఇంకుడు గుంటలు నిర్మించినందున ఆ చుట్టు ప్రక్కల పడిన వృధాగా పోయే వర్షపు నీరు ఆ గుంటలో చేరి భూగర్భ జల మట్టము పెరిగి ఇదివరకు ఎండిపోయిన గొట్టపు బావులు తిరిగి జలసిరితో నిండిన సందర్బాలు అనేకం ఉన్నాయని రవీందర్ ముదిరాజ్ కోరారు.





- ప్రతిఇంటికి ఇంకుడు గుంత ఉండేలా ప్రభుత్వం - కఠిన నిబంధనలు పెట్టాలి: కోలా రవీందర్ ముదిరాజ్

# కుత్బుల్లాపూర్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్







**కుత్బుల్లాపూర్ మే 13 తెలంగాణ షాన్ ప్రతినిధి జెమిని నాగరాజు గౌడ్** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 126 – జగద్గిరిగుట్ట డివిజన్ భూదేవి హిల్స్ లో నూతనంగా చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి పరిచామని, చేసిన అభివృద్ధిని చూసే నన్ను మూడవ సారి భారీ మెజారిటీ గెలిపించిన మీకు ఎల్లవేళలా కృతజ్ఞుడనై ఉంటానని, రానున్న రోజుల్లో కూడా భూదేవి హిల్స్ తో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు బాబు గౌడ్, విఠల్, శశిధర్, జైహింద్, తిరుమల్ రెడ్డి, మల్లా చారి, తిరుపతి, దినేష్, సత్యనారాయణ, మెట్ల శ్రీను, ఎర్ర లక్ష్మయ్య, బ్రహ్మానంద చారి, మహంకాళి, వెంకటేష్, అజం, ప్రభాకర్, ఆంజనేయులు, నాగరాజు, ముంతాజ్, నవీన్, రాజు, సురేష్, మధు, సోమయ్య, తారా సింగ్, మహిళా నాయకురాలు త్రివేణి, మంజుల, పార్వతీ, పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు బాలకృష్ణ, భూదేవి హిల్స్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో,రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- సిఐటియు జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్





**కుత్బుల్లాపూర్ మే 13 తెలంగాణ షాన్ ప్రతినిధి జెమిని నాగరాజ్ గౌడ్** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్‌బి జేఎన్టీయూ ఆటో స్టాండ్ వద్ద మే 20 దేశ వ్యాపిత సమ్మె జయప్రదం చేయాలని ప్రచారంలో భాగంగా బాచుపల్లి ఏరియా సిఐటియు ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా సిఐటియు నాయకులు ఏం చంద్రశేఖర్, సిఐటియు ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మహమ్మద్ జమీల్, వెంకటేశ్వరరావు, ఆటో యూనియన్ సీనియర్ నాయకులు ప్రభుదాస్, బాబు నాయక్ మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు ఆటో రవాణా రంగ కార్మికుల జీవితాలను దిగజార్చి, చిద్రం చేస్తున్నాయన్నారు. కార్మికుల మెడకు ఉరితాడు లాంటి నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, మోటార్ వాహన చట్టం 2019 ని సవరించాలని ,సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి స్కీం ద్వారా నష్టపోతున్న ఆటో క్యాబ్ డ్రైవర్లకు నెలకు ?4,500/బిఇచ్చి వారి జీవితాలకు భరోసా కల్పించాలన్నారు.ఈ ఎస్ఐ,పిఎఫ్ చట్టాలను సవరించి ఆటో రవాణా రంగ కార్మికులందరికీ వర్తించేలా చర్యలు చేపట్టాలన్నారు. కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం 10 లక్షలు ఇవ్వాలన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు మరియు టోల్ చార్జీలను తగ్గించాలని కోరారు. కార్మిక హక్కులు, కార్మిక ఉద్యమాలను, మన ఆటో రవాణా రంగాన్ని, మన బతుకులు, భద్రతను కాపాడుకోవడానికి మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు అందరూ పాల్గొనాలని సిఐటియు పిలుపునిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు భాస్కర్ నరసింహ లింగా రెడ్డి లతీఫ్ %ఎమ్% అశోక్ అక్తర్ ప్రకాష్ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసిన ప్రాగటూల్స్ వాసులు



**కుత్బుల్లాపూర్ మే 12 తెలంగాణ షాన్ ప్రతినిధి జెమిని నాగరాజ్ గౌడ్** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 132 డివిజన్ జీడిమెట్ల పరిధిలోని ప్రాగటూల్స్ వారు 32సం౹౹ గా అక్కడ 119 ఇండ్లకు పైగా నిర్మించుకున్నారు ప్రస్తుతం అక్కడ బల్క్ వాటర్ కనెక్షన్ ప్రస్తుత నివాసితులకు ఇబ్బంది పడుతుందని వేరు వేరు కనెక్షన్ కొరకు స్థానిక నివాసితుల ఇబ్బందులను నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసి విన్నవించగా వెంటనే సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సంబంధిత అధికారులతో మాట్లాడి అతి త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రావణ్ కుమర్, ప్రసాదా రావు , రామ్ బాబు, వి . సుదర్శన్ రెడ్డి, బల్ రెడ్డి, ఎల్ . సుదర్శన్ గౌడ్, పరమేశ్వర్ రావు, గంగాధర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మిగిలిపోయిన అభివృద్ధి పనులను త్వరలోనే చేపడుతాం :ఎమ్మెల్యే



కుత్బుల్లాపూర్ మే 13 తెలంగాణ షాన్ ప్రతినిధి జెమిని నాగరాజు గౌడ్ కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 130 సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీ వాసులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి కాలనీలో మిగిలిపోయి ఉన్న సీసీ రోడ్డు పనులను పూర్తిచేయాలని కోరారు.

ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... సుభాష్ నగర్ డివిజన్ లోని అన్నీ కాలనీలలో అభివృద్ధి పనులను దాదాపు పూర్తిచేశామని, ఇంకా ఏమైనా మిగిలిపోయి ఉంటే ప్రణాళికలు రూపొందింపచేసి త్వరలోనే చేపడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కుమ్మరి చందు, భీమ్ రాజ్, మస్తాన్, గిరి, మున్నా, మహేష్, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కె శెట్టి ప్రసాద్ ఘనంగా జన్మదిన వేడుకలు



కాప్రా మే 13

ఎస్ రావు నగర్ డివిజన్ టు అధ్యక్షులు కే శెట్టి ప్రసాద్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ ఏఎస్ రావు నగర్ కాంగ్రెస్ నాయకులు మేడ్చల్ మల్కాజిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్, కొత్త అంజిరెడ్డి,బొజ్జ రాఘవరెడ్డి,భూపాల్ రెడ్డి, అజీజ్,మేడ్చల్ మల్కాజిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పూర్ణ యాదవ్, సుంకు శ్రీకాంత్ రెడ్డి, ఎస్,ఎస్,ఎల్ ప్రెసిడెంట్ తాడూరి అనిల్ కుమార్, భద్రగామ నరసింహ, మామిడి శ్రీనివాస్, రవి నాయక్, గడ్డం యాదగిరి, రాకేష్ యాదవ్,మల్లారెడ్డి నరేందర్ గౌడ్, సంతోష్ చారి, ఉషా రాణి, భవానీ, సునీత, ఎస్ సంధ్య,అపర్ణ,సింగం కిరణ్, సందీప్ గౌడ్, రాములు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# బండారి రాజిరెడ్డి సేవలు మరువలేనివి

## : ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**కాప్రా మే 13:** ఉప్పల్ నియోజకవర్గానికి తన సోదరుడు దివంగత బండారి రాజిరెడ్డి చేసిన సేవలు మరువలేనివి అని ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. డాక్టర్ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని సౌత్ కమలనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తన తుదిశ్వాశ వరకు ప్రజల కోసమే ఆలోచించే వ్యక్తి రాజిరెడ్డి మరణం అందరికీ తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి , మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి, కమల నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాఘవ రెడ్డి, మహిపాల్ రెడ్డి కుమార స్వామి రహీం మురళి పంతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ నుంచి రెండు వందేభారత్ ట్రైన్స్



**వరంగల్ :** వరంగల్ ప్రజలకు భారతీయ రైల్వే శుభవార్త అందించింది. మే నెల చివరి నాటికి రెండు వందే భారత్ స్లీపర్ రైళ్లు వరంగల్ మీదుగా రాకపోకలు సాగించనున్నాయి. ఈ రైళ్లు ప్రయాణికులకు విమాన ప్రయాణ అనుభూతిని అందించేలా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించబడ్డాయి. ప్రస్తుతం సికింద్రాబాద్ – విశాఖపట్టణం – సికింద్రాబాద్ మధ్య వరంగల్ మీదుగా రెండు వందే భారత్ రైళ్లు విజయవంతంగా నడుస్తున్నాయి.వీటికి అదనంగా స్లీపర్ తరగతి వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టాలని రైల్వేశాఖ నిర్ణయించింది. ప్రస్తుతం నడుస్తున్న వందే భారత్ రైళ్లలో కూర్చుని ప్రయాణించేందుకు చైర్ కార్, ఎగ్జిక్యూటివ్ చైర్ కార్ తరగతులు ఉన్నాయి. అయితే.. కొత్తగా ప్రవేశపెట్టనున్న స్లీపర్ రైళ్లు రాత్రి వేళ ప్రయాణించే వారికి ఎంతో సౌకర్యంగా ఉంటాయి.వందే భారత్ రైళ్లు చాలా వేగంగా ప్రయాణిస్తున్నాయన్న సంగతి తెలిసిందే.. అయితే పడుకొని ప్రయాణించడానికి అవకాశం లేదని చాలా మంది ప్రయాణికులు నిరుత్సాహానికి గురవుతున్నారు. దూరం వెళ్లే వారు అంత సమయం కూర్చొని వెళ్లేందుకు ఇష్టపడటం లేదు.. దీంతో కొత్తగా ప్రవేశపెట్టే వాటిలో ఈ సౌకర్యం ఉండనుంది. ఇక ఏం చక్కా పడుకొని మీ జర్నీని స్టార్ట్ చేయవచ్చు.స్లీపర్ రైలు ట్రయల్ రన్.. 180 కిలో మీటర్ల వేగంతో దూసుకెళ్లిందిగంటకు 180 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి. మొదటి దశలో దేశవ్యాప్తంగా 9 రైళ్ల ప్రవేశపెడుతున్నారు. తెలుగు రాష్ట్రాలకు 2 రైళ్లు కేటాయించారు. రెండు రైళ్లు వరంగల్ మీదుగా ప్రయాణిస్తాయి. ఒకటి విజయవాడ నుండి అయోధ్య (వారణాసి) వరకు, మరొకటి సికింద్రాబాద్ నుండి తిరుపతి వరకు నడుస్తాయి. ప్రతి రైలులో 16 బోగీలు ఉంటాయి .రైల్వేశాఖ ఈ రైళ్ల టికెట్ ధరలు, ఆగే స్టేషన్ల వివరాలను ఇంకా వెల్లడించలేదు. ఈ నెలాఖరులోగా వీటిని ప్రారంభించే అవకాశం ఉందని రైల్వే వర్గాలు చెబుతున్నాయి. వరంగల్ మీదుగా స్లీపర్ వందే భారత్ రైళ్లు ప్రారంభం కానుండటం పట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పడుకొని వందేభారత్ రైళ్లో ప్రయాణించాలనుకునే వారికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది.

# ఆంధ్రావాళ్లు...నాన్ లోకల్ టాప్ ర్యాంక్ వచ్చిన లాభం లేదు



**హైదరాబాద్ :** తెలంగాణ ఎంసెట్ ఫలితాల్లో ర్యాంకులు సాధించిన ఏపీ విద్యార్థులకు బ్యాడ్‌న్యూస్. టాప్ ర్యాంకులు సాధించినా సీట్లు మాత్రం రావు. ఈ విద్యా సంవత్సరం నుండి అమల్లోకి వస్తున్న కొత్త నిబంధనల ప్రకారం వారికి కన్వీనర్ కోటాలో 15 శాతం సీట్లు పొందే అవకాశం లేదు. విభజన చట్టంలోని పదేళ్ల గడువు ముగియడంతో.. తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కన్వీనర్ కోటాలోని 85 శాతం సీట్లు స్థానికులకు కేటాయిస్తుండగా.. మిగిలిన 15 శాతం స్థానికేతర కోటా సీట్లు కూడా తెలంగాణ మూలాలున్న కుటుంబాల విద్యార్థులకే దక్కుతాయి.అంటే ఏపీ సహా.. ఇతర రాష్ట్రాల విద్యార్థుల తల్లిదండ్రులు తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులైతేనే వారు ఈ కోటాకు అర్హులు. గత పదేళ్లలో ఏటా ఈ 15 శాతం కోటాలో 3,500 నుండి 4,000 సీట్లు ఏపీ విద్యార్థులకు దక్కేవి. ఈసారి ఆ అవకాశం లేకపోవడంతో తెలంగాణ విద్యార్థులకు ఆ మేరకు ప్రయోజనం చేకూరనుంది. దీనివల్ల ఈసారి మంచి కాలేజీల్లో కటాఫ్ ర్యాంకులు పెరిగే అవకాశం ఉంది. హైదరాబాద్ నగరంలో ఇంటర్ చదివినప్పటికీ.. స్థానిక కోటా కింద సీటు పొందాలంటే విద్యార్థులు 6 నుండి ఇంటర్ వరకు ఏడేళ్లలో నాలుగేళ్లు తెలంగాణలో చదివి ఉండాలి. దీంతో హైదరాబాద్‌లోని కార్పొరేట్ కాలేజీల్లో ఇంటర్ చదివిన చాలా మంది ఏపీ విద్యార్థులు స్థానికేతరులుగా పరిగణించబడతారు. వారు మంచి ర్యాంకులు సాధించినా.. కన్వీనర్ కోటా సీటు మాత్రం పొందలేరు.విజయవాడలోని కాలేజీల్లో చదివిన విద్యార్థులు ప్రాక్టీస్ కోసం తెలంగాణ ఎంసెట్ రాసినా.. వారు కూడా ప్రవేశానికి అర్హులు కాదు. నిజానికి ఎంసెట్‌లో మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులు చాలా మంది జేఈఈ మెయిన్‌లోనూ మంచి ర్యాంకులు పొందినవారే. వారు ఐఐటీలు లేదా టాప్ ఎన్ఐటీల్లో సీట్లు పొందుతారు. కాబట్టి, ఎంసెట్‌లో టాప్ ర్యాంకులు సాధించిన తెలంగాణ విద్యార్థులు కూడా ఇక్కడ చేరేది చాలా తక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

# క్లాసిక్ ఎన్ క్లేవ్ కాలనీ లో స్ట్రోమ్ వాటర్ డ్రైయిన్ పనులు

## - ప్రారంభించిన కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి



**కాపుర మే 13:** కాప్రా డివిజన్ లోని క్లాసిక్ ఎన్ క్లేవ్ కాలనీ లో స్ట్రోమ్ వాటర్ డ్రైయిన్ పనులు ప్రారంభించిన కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ – డివిజన్ లోని క్లాసిక్ ఎన్ క్లేవ్ కాలనీ లో రూ.46లక్షల వ్యయం తో స్ట్రోమ్ వాటర్ డ్రైయిన్ పనులు ప్రారంభించామని తెలిపారు.

దాదాపు 25సంవత్సరాల క్రితం ఏర్పడిన క్లాసిక్ ఎన్ క్లేవ్ కాలనీ వాసులు ఇళ్లముందు మురుగు నీరు, వర్షపు నీరు నిలిచి తీవ్ర ఇబ్బందులకు గురై తన దృష్టికి తీసుకురావడంతో 46లక్షల వ్యయంతో నూతన స్ట్రోమ్ వాటర్ డ్రైయిన్ ఏర్పాటు పనులు మంజూరు చేయించి ఈరోజు పనులు ప్రారంభించామని తెలిపారు. స్ట్రోమ్ వాటర్ డ్రైయిన్ నిర్మాణంతో కాలానీవాసుల సమస్య తీరనుందని తెలిపారు.

కాప్రా డివిజన్ లోని అన్ని కాలనీలు, బస్తీల అభివృద్ధికి తను నిరంతరం కృషిచేస్తున్నానని, తన క్రమశిక్షణ, దీక్షా దక్షతకు మెచ్చి కాప్రా ప్రజలు తనకు రెండు పర్యాయాలు కార్పొరేటర్ గా భాధ్యతలు అప్పగించి వారికి సేవచేసే భాగ్యం కల్పించారని తెలిపారు. కాప్రా డివిజన్ ప్రజలకు ఋణపడి ఉన్నానని,డివిజన్ ప్రజల సేవలోఎల్లవేళలా అందుబాటులో డివిజన్ సమస్యలు పరిష్కరిస్తూ, డివిజన్ అభివృద్ధి పనులు చేపడుతున్నానని తెలిపారు.

జనావాసాలు పెరుగుతుండడంతో వర్షపునీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో చెరువులు, కుంటలు ఎండిపోయి భూఅంతర్భాగ నీటి ప్రవాహం, నీటి స్థాయి తగ్గి తీవ్ర నీటి సమస్య ఏర్పడే అవకాశం ఉందని, వర్షపు నీటిని స్ట్రోమ్ వాటర్ డ్రైయిన్ (బాక్స్ వాటర్ డ్రైయిన్) ద్వారా రోడ్ల నీరు నివలకుండా చేసి ఆ నీటిని చెరువులు, నాలాలకు మళ్లిస్తే భూఅంతర్భగ నీటి స్థాయి పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా క్లాసిక్ ఎన్ క్లేవ్ కాలనీ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ని సన్మానించి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం GHMC డి ఈ బాలకృష్ణ, ఏ ఈ సూరజ్ మరియు సిబ్బంది అలాగే కాప్రా డివిజన్ కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్, పడమటి మల్లారెడ్డి, బాబురావ్, సంతోష్ చారి, ఆకుల సంతోష్, శ్రీకాంత్ గౌడ్, మనోజ్ కుమార్, కాప్రా డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జి అరుణ్ కిరణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు అభిరామ్, విజయ్ తదితరులు మరియు కాలనీల ప్రతినిధులు పంకజ్ శర్మ, రామ్మోహన్, నరేందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ డాక్టరేట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా డాక్టర్ రామ్ నర్సింహా గౌడ్ నియామకం

**తార్నాక, మే 13:** తెలంగాణ డాక్టరేట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా, మలిదశ తెలంగాణఉద్యమకారుడు,భారస పార్టీ రాష్ట్ర నాయకుడు,ఉస్మానియా యూనివర్సిటీ న్యాయ కళాశాల పూర్వపు విద్యార్థి డాక్టర్ వీరమళ్ళ రామ్ నర్సింహా గౌడ్ ను నియమించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పెద్దిరెడ్డి నరేందర్ రెడ్డి, పూర్వపు అధ్యక్షులు డాక్టర్ రమణ రావు.ఈ సందర్భంగా వారి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకోవడం జరిగింది అని డాక్టర్ రామ్ నర్సింహా గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన తెలంగాణ డాక్టరేట్స్ అసోసియేషన్ ప్రతినిధులు, డాక్టర్ బొల్లం తిరుపతి,డాక్టర్ మహేందర్,డాక్టర్ రామనాయుడు, డాక్టర్ నర్సింహా, డాక్టర్ విజయ్, డాక్టర్ పనకంటి భాస్కర్, డాక్టర్ రాజేష్,డాక్టర్ సురకంటి కరుణాకర్ రెడ్డి, డా :రాజు, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కళకళలాడుతున్న లాడ్ బజార్



**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరం పాతబస్తీలోని చార్మినార్ పరిసర ప్రాంతంలో ప్రసిద్ధ గాజుల మార్కెటే ఈ లాడ్ బజార్. ఇక్కడ ప్రత్యేకంగా తయారుచేసిన గాజులు విరివిగా దొరుకుతాయి. లాడ్ బజార్‌లో షాపింగ్ చేయడానికి వచ్చే ఆడవాళ్లతో ఆ ప్రాంతమంతా ఎప్పుడూ సందడిగా ఉంటుంది. అంతటి పేరున్న ఈ ప్రాంతం కొన్ని రోజులుగా మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. దీనికి ప్రధాన కారణం మిస్ వరల్డ్ పోటీలకు చెందిన అంతర్జాతీయ సుందరీమణులు ఇటీవల చార్మినార్‌ను సందర్శించడమే. ప్రపంచ దేశాల అందగత్తెలు ఈ ప్రాంతాన్ని సందర్శించడంతో అందరి నోళ్లలో ఇప్పుడు లాడ్ బజార్ పేరే వినబడుతోంది. దాంతో పాటు సహజంగానే అమ్మకాలు పెరిగినట్టు స్థానిక వ్యాపారస్తులు చెబుతున్నారు.అయితే.. ఇదే సందర్భాన్ని అవకాశంగా మలచుకున్న గాజుల వ్యాపారులు తమ షాపుల్ని కొత్తగా అలంకరిస్తున్నారు. సందర్శకులను, కొనుగోలుదారులను ఆకర్షించడానికి వింత వింత డిజైన్ల గాజులతో, ట్రెండీ కలర్స్‌తో, శబ్దాన్ని ఇస్తూ మెరిసిపోతున్న వయ్యారపు గాజులతో బజార్‌ను కళకళలాడేలా తీర్చిదిద్దుతున్నారు. పాకిస్థాన్, రాజస్థాన్, లక్నో వంటి తదితర ప్రదేశాల నుంచి తెప్పించిన ప్రత్యేక హ్యాండ్‌మేడ్ గాజులు ఇప్పుడు లాడ్ బజార్‌లో అందుబాటులో ఉన్నాయి.ఎప్పుడూ కళకళలాడుతూ ఉండే చార్మినార్ పరిసరాలు ప్రపంచ అందగత్తెలు రాకతో మరింత కొత్త శోభను సంతరించుకున్నాయి. ఎప్పుడూ సందర్శకులతో హడావిడిగా ఉండే ఈ ప్రాంతం మిస్ వరల్డ్ బావమల సందర్శనతో మరింత సందడిగా మారింది. ఇది ఒక రకంగా నగర అభివృద్ధికి, వ్యాపార లావాదేవీలకు మంచి చేస్తుందని అంటున్నారు స్థానికులు. ప్రపంచ దేశాల సుందరీమణులు చార్మినార్ గాజులపై ఆసక్తి చూపడంపై స్థానిక వ్యాపారులకు కూడా కొత్త ఉత్సాహాన్ని ఇచ్చినట్లయింది. దీంతో ఇప్పుడు వివిధ దేశాల పర్యాటకులు కూడా ఈ ప్రాంతానికి రావడానికి ఆసక్తి కనబరుస్తున్నట్లు తెలుస్తోంది.మొత్తంగా హైదరాబాద్ నగరంలో మిస్ వరల్డ్ పోటీలు జరుగుతుండడం.. నగర అభివృద్ధికే కాకుండా తమకు కలిసొచ్చిందని వ్యాపారాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు లాడ్ బజార్ అంటే కేవలం గాజుల మార్కెట్ మాత్రమే కాదు.. గ్లోబల్ గ్లామర్‌కు తెరతీసే అద్దం అవుతుందని, ఇది స్వాగతించదగిన పరిణామం అని స్థానిక వ్యాపారులు చెబుతున్నారు.

# మరింత ముందుగా నైరుతి రుతుపవనాలు



**హైద్రాబాద్ :** ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న టైంలో ఐఎండీ గుడ్ న్యూస్ చెప్పింది. అనుకున్న టైం కంటే ముందే రుతుపవనాలు వచ్చేస్తున్నట్టు వెల్లడించింది. ఎండలతో అల్లాడిపోతున్న ప్రజలకు నిజంగా ఇది మంచి గుడ్ న్యూస్. మే 30 నాటికి దేశంలోకి రుతుపవనాలు వస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. కానీ అంతకంటే ముందుగానే వచ్చేస్తున్నట్టు మారిన వాతావరణం బట్టీ ఐఎండీ స్పష్టం చేసింది.ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ముందుగా అనుకున్న అంచనాలు కంటే నాలుగు రోజులు ముందుగానే వచ్చేస్తున్నట్టు వాతావరణ శాఖ తెలిపింది. మే 15 తర్వాత అండమాన్ నికోబార్ దీవులకు రుతుపవనాలు చేరుకుంటాయని అంచనా వేశారు. కానీ ఇప్పుడు ఉన్న అనుకూల వాతావరణం చూస్తే ఈ రెండు రోజుల్లోనే వర్షావరణం ప్రారంభంకానుందని స్పష్టమవుతుంది. రేపు లేదా ఎల్లుండి ఉదయం అండమాన్‌కు తాకనున్న రుతుపవనాలు... 25 తర్వాత ఎప్పుడైనా కేరళను తాకబోతున్నాయి. ఇప్పుడు ఉన్న అంచనాల ప్రకారం ఈ ఏడాది పుష్కలంగా వర్షాలు పడతాయని చెబుతున్నారు. చాలా ప్రాంతాల్లో గతేడాది కంటే ఎక్కువ వర్షాలు పడతాయని లెక్కలు వేస్తున్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, ఉక్కపోత మధ్య భారత వాతావరణ శాఖ పెచ్చిన గుడ్ న్యూస్ రైతులతోపాటు అన్ని వర్గాల ప్రజల్లో ఆనందం నింపింది. కేరళలో రుతుపవనాల రాక భారతదేశంలో వర్షాకాలం ప్రారంభంగా పరిగణిస్తారు. వ్యవసాయానికి ఈ సీజన్ చాలా ముఖ్యమైంది. సాధారణంగా రుతుపవనాలు జూన్ 1న వస్తాయి. కానీ ఈసారి మాత్రం చాలా ముందుగానే వస్తున్నట్టు వాతావరణ శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. 2020 సంవత్సరంలో భారతదేశంలో జూన్ 1న, 2021 సంవత్సరంలో జూన్ 3న, 2022 సంవత్సరంలో మే 29న, 2023 సంవత్సరంలో జూన్ 8న, 2024 సంవత్సరంలో మే 30న రుతుపవనాలు దేశంలోకి వచ్చాయి. ఇప్పుడు మాత్రం వారం రోజులు ముందుగానే వస్తున్నట్టు లెక్కలు వేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో గత కొన్ని రోజులుగా భిన్నమైన వాతావరణం కనిపిస్తోంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండ దంచి కొడుతోంది. సాయంత్రం నాలుగు తర్వాత ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు భయభ్రాంతులకు గురి చేస్తోంది. ఈ అకాల వర్షాలు రైతులకు చాలా నష్టం కలిగించాయి. ఉద్యానవన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది.

# బలోచిస్తాన్ చరిత్ర ఏంటి ?

ప్రత్యేక దేశాన్ని బలోచిస్థాన్ ప్రజలు ఎందుకు కోరుకుంటున్నారు ? పహల్గాం దాడి తర్వాత ఇండియా పాకిస్తాన్ పై విజయవంతంగా దాడులు ఉగ్రవాద శిబిరాలను, ఉగ్రవాద కేంద్రాలను , ఉగ్రవాదులను మట్టుబెట్టింది.ఇది జరిగిన తర్వాత పాక్ భారత్ పై డ్రోన్లు, యుద్ధ విమానాలు, క్షిపణులతో దాడులకు పాల్పడేందుకు సిద్ధమయింది. అయితే మన ఆర్మీ ఆ ప్రయత్నాలను నిర్వీర్యం చేసి విజయం సాధించింది. ఈ తరుణంలో బలుచిస్తాన్ ఆర్మీ పాక్ పై దాడులకు పాల్పడింది. బలుచిస్థాన్ ప్రాంతం తమ ఆధీనంలోకి వచ్చిందని ప్రకటించుకుంది. అయితే అసలు బలుచిస్థాన్ చరిత్ర ఏంటి. ఎందుకు వారు ప్రత్యేక దేశం కోరుకుంటున్నారో తెలుసుకుందాం.బలోచిస్థాన్ పేరుకు అర్థం ఏంటంటే...?బలోచిస్థాన్ అనే పదం బలుచ్ , స్తాన్ అనే రెండు పదాల కలయికతో ఏర్పడింది. బలుచ్ అనేది ఆ ప్రాంతంలో నివసించే ప్రజల్ని సూచిస్తుంది. వీరు ఇండో - ఇరాన్ మూలాలు కలిగిన గిరిజనులు. వీరు బలోచీ భాషను మాట్లాడతారు. బలో అంటే బల్ అంటే బలోచ్ ప్రజలు ఓచ్ అంటే పాత ఇరానియన్ భాష ప్రకారం జాతి లేదా సమూహం అనే అర్థం వస్తుంది. ఇస్తాన్ అనేది పర్షియన్ పదం. అంటే ప్రత్యేక ప్రాంతం లేదా దేశం అనే అర్థం వస్తుంది. బలోచిస్థాన్ అంటే పాకిస్తాన్ లాగా బలూచ్ ప్రజలు నివసించే దేశం అనే అర్థం వస్తుంది.బలోచిస్థాన్ చరిత్ర లోకి వెళ్తే...బలోచిస్థాన్ చరిత్రలోకి వెళ్తే 1839లో బ్రిటీష్ సైన్యం కలత్ పై దాడి చేసింది. కలత్ అంటే ఇప్పుడు బలోచిస్థాన్ ప్రాంతాన్నే నాడు కలత్ గా పిలిచేవారు. కలత్ ను మీర్ మెహ్రాబ్ ఖాన్ అహ్మద్ జాయ్ 1817 నుండి 1839 వరకు పాలించారు. బ్రిటీష్ వారు అఫ్ఘనిస్తాన్ పై దాడి చేసినప్పుడు కలత్ రాజు మీర్ మెహ్రాబ్ ఖాన్ అందుకు ఆంగ్లేయులకు సహకరించలేదు. ఈ కారణంగా 1839 లో కలత్ పై బ్రిటీషర్లు దాడి చేసి మెహ్రాబ్ ఖాన్ ను చంపివేశారు. స్థానిక గిరిజన సర్దార్ నాయకులతో ఈ ప్రాంతాన్ని ఆంగ్లేయ పాలకులు తమ అదుపులో పెట్టుకున్నారు. ఇది బలోచ్ గిరిజన ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారి తీసింది. ఈ కారణంగా తరచూ ఆంగ్లేయులపై వీరు తిరుగుబాటు చేసే రు. 1920ల నాటికి బలోచ్ జాతీయవాదానికి అంకురార్పణ జరిగింది. ప్రజల్లో తీవ్ర స్వాంతంత్ర కాంక్ష పెరిగింది.1929లో అంజుమాన్ - ఎ- ఇత్తెహాద్ - ఎ- బలోచిస్తాన్ అనే సంస్థ పురుడు పోసుకుంది. ఈ సంస్థ బలోచ్ సంస్కృతిని కాపాడటం, కలోత్ రాజ్య స్వతంత్ర కోసం అంటే బలోచిస్థాన్ ప్రత్యేక డిమాండ్ లక్ష్యంగా పని చేయడం ప్రారంభించింది. వలస రాజ్యాలకు స్వాతంత్రం ఇచ్చే సమయానికి అంటే భారత దేశ విభజన సమయానికి కలత్ రాజ్యం మీర్ అహ్మద్ యార్ ఖాన్ నాయకత్వంలో స్వతంత్ర దేశంగా ప్రకటించుకుంది. సాక్షాత్తు పాకిస్తాన్ పితగా చెప్పుకునే మహమ్మద్ అలీ జిన్నా ఈ డిమాండ్ కు మద్దతు ఇవ్వడం గమనార్హం. కలత్ స్వతంత్రతను ముస్లింలీగ్ గౌరవిస్తుందని 1947 ఆగష్టు 11వ తేదీన ఇరువురు నేతల మధ్య ఒప్పందం కుదిరింది. కాని పాకిస్తాన్ ఈ ఒప్పందాన్ని తుంగలో తొక్కి 1948 మార్చి 27వ తేదీన తమ సైన్యంతో కలత్ ను బలవంతంగా ఆక్రమించుకుంది. విలీన ఒప్పందంపై సంతకం చేయాలని కలత్ నేతలపై ఒత్తిడి ప్రారంభించింది. దీంతో కలత్ భారతదేశంలో కలిసేందుకు సిద్ధమవుతోందని అయితే బౌగోళిక పరిస్థితుల దృష్ట్యా సాధ్యం కాదని భారత దేశ నాటి ప్రధాని నెహ్రూ తిరస్కరించారన్న వార్తలు వచ్చాయి.మహమ్మద్ ఆలీ జిన్నా సూచన మేరకు 1948 లో సైనిక చర్య చేపట్టి బలవంతంగా మీర్ అహ్మద్ యార్ ఖాన్ ను కరాచి తీసుకెవెళ్లి పాకిస్తాన్ లో విలీనం అయినట్లు సంతంకం పెట్టించారు. దీన్ని బలోచ్ ప్రజలు , ప్రిన్స్ అబ్దుల్ కరీం తిరస్కరించి 1948లో గెరిల్లా దాడులకు దిగి తిరుగుబాటు చేశారు. అయితే పాక్ సైన్యం ఈ తిరుగుబాటును అణిచి వేసి కరీంను జైల్లో పెట్టింది.అలుపెరుగకుండా పాక్ పై తిరుగుబాట్లు చేస్తోన్న బలోచిస్థాన్ వాదులుపాక్ పై పైన చెప్పుకున్నట్లు తొలి తిరుగుబాటుకు 1948లో ప్రిన్స్ అబ్దుల్ కరీం నేతృత్వం వహించారు. ఆయన అరెస్టు తర్వాత 1958–59 కాలంలో నౌషేరా ఖాన్ నాయకత్వంలో మరో తిరుగుబాటు చేశారు. ఈ తిరుగుబాటుకు కారణం బలోచిస్తాన్ లో పాక్ సైన్యం చేస్తోన్న ఆకృత్యాలు, ఆధిపత్య ధోరణికి, రాజకీయ నేతలపై ఉక్కుపాదం మోపడం వంటి చర్యలను వ్యతిరేకిస్తూ జరిగింది. ఆ తర్వాత 1963 నుండి 1969 వరకు బలోచిస్థాన్ లిబరేషన్ ఫ్రంట్ తిరుగుబాటుకు నాయకత్వం వహించింది. పాక్ జైళ్లలో ఉన్న బలోచిస్థాన్ ఖైదీల విడుదల, బలోచ్ లోని గ్యాస్ సహా ఇతర వనరుల విషయంలో సమాన వాటా ఇవ్వాలని , వన్ యూనిట్ విధానం రద్దును డిమాండ్ చేస్తూ అంటే బలోచిస్థాన్, సింధ్, ఖైబర్ ఫఖ్తూన్ ఖ్వా, అప్పటి తూర్పు పాకిస్థాన్, పంజాబ్ రాష్ట్రాలను కలిపివేసి కేంద్రపాలన ఏర్పాటు చేయాలని 1955 నుండి 1970 వరకు పాక్ పాలకులు వన్ యూనిట్ విధానం కోసం ఆలోచన చేశారు. దీన్ని అన్ని రాష్ట్రాల వారు తమ సంస్కృతి, భాష, సంప్రదాయాలు కాలగర్భంలో కలిసిపోతాయని విభేదించారు.చివరకు 1970లో ఇది రద్దు చేయడం జరిగింది. ఈ డిమాండ్లపై బీఎల్ఎఫ్ పాక్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసింది. దీనికి షేర్ మహమ్మద్ బిజ్రానీ మర్రీ నాయకత్వం వహించారు. ఇతను పరారీ అనే గెరిల్లా యుద్ధ సంస్థను ఏర్పాటు చేసి పాక్ సైన్యంపై దాడులు చేశారు. చివరకు 1969 పాక్ సైన్యం– బీఎల్ఎఫ్ ల మధ్య కాల్పుల విరమణ జరిగింది. వన్ యూనిట్ విధానం రద్దు అయింది. ఈ గెరిల్లా వార్ లో పాల్గొన్న తిరుగుబాటు దారులకు పాక్ ప్రభుత్వం క్షమా బిక్ష ప్రకటించింది. ఆ తర్వాత 1973–77 కాలంలో తీవ్రమైన స్థాయిలో తిరుగుబాటు జరిగింది. దీనికి ఖైర్ బక్ష్ మారీ, అతాఉల్లా మెంగల్ వంటి స్థానిక గిరిజన సర్థార్ లు నాయకత్వం వహించారు. ఇందుకు ప్రధాన కారణం జుల్ఫికర్ ఆలీ భుట్టో ప్రభుత్వం బలోచిస్తాన్ ప్రభుత్వాన్ని రద్దు చేసింది. ఇరాక్ నుండి బలోచ్ వాదులకు ఆయుధాలు అందుతున్నాయని వారిపై సైనిక దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో 80 వేల సైనికులు పాల్గొన్నారంటే బలోచ్ తిరుగుబాటు ఎంత పెద్ద స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ దాడుల్లో బలోచ్ వాదులు ఏడు వేల నుండి పది వేల మంది మరణించినట్లు చెప్తారు. అదే రీతిలోపాక్ సైన్యంలోను మూడు నుండి ఐదు వేల మంది మరణించినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత జియా ఉల్ హక్ జుల్ఫికర్ ఆలీ భుట్టోను సైనిక చర్య ద్వారా దింపి అధికారంలోకి రావడంతో ఈ సమస్యను రాజకీయంగా పరిష్కరించడానికి సిద్ధపడటం, బలోచ్ నాయకులు ఆఫ్ఘాన్ లో శరణార్థులుగా వెళ్లడంతో ఈ తిరుగుబాటు ముగిసింది. ఇక ఆ తర్వాతి తిరుగుబాటు ప్రస్తుత పరిస్థితులకు దారి తీసిన తిరుగుబాటుగా చరిత్రకారులు చెబుతారు.2006లో నవాబ్ అక్బర్ బుగ్టి హత్యతో బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ పెద్ద ఎత్తున తిరుగుబాటు లేవదీసింది.




బలోచిస్థాన్ లో జనరల్ ముషారఫ్ సైనిక స్థావరాలు పెంచడం, చైనా పాక్ ఆర్థిక కారిడార్ సీపెక్ ప్రాజెక్టును ప్రారంబించడం వంటి చర్యలు బలోచిస్థాన్ ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారి తీసాయి. తమ వనరులు కొల్లగొడుతున్నారని, తమకు సరైన వాటా రావడం లేదని, పంజాబీల ప్రాబల్యం పెరుగుతుందన్న కారణాలతో బలోచీవాదులు తిరుగుబాటుకు సిద్ధమయ్యారు సీపెక్ ప్రాజెక్టుల్లో బలోచిస్థానేతరులకు ఉపాధి కల్పించడం వంటివి చర్యలు ఆగ్రహాన్ని తెప్పించాయి. అయితే దీన్ని వ్యతిరేకించిన మాజీ ముఖ్యమంత్రి , గవర్నర్ గా పని చేసిన నవాబ్ అక్బర్ బుగ్టి హత్య కావడం ఉద్యమాన్ని తీవ్రతరం చేసింది. ఇతను వనరుల్లో సమాన వాటాను డిమాండ్ చేశారు. అంతే కాకుండా గ్వాదర్ పోర్టు నిర్మాణాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. అతని హత్య బలోచిస్థాన్ ఉద్యమాన్ని మరో ఎత్తుకు తీసుకెళ్లింది.బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ఏర్పాటు ?బలోచిస్థాన్ లిబరేషన్ ఫ్రంట్ 2000 దశకంలో ఏర్పాటు అయింది. ఇది సాయుధ గెరిల్లా యుద్ధ నైపుణ్యం కలిగిన సంస్థగా దీన్ని రూపొందించారు. 1973 –77 కాలంలో బలోచిస్థాన్ తిరుగుబాట్లకు నాయకత్వం వహించిన ఖైబర్ బక్ష్ మర్రీ కుమారుడు మీర్ బలచ్ మర్రీ ఈ బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. ఓ రకంగా చెప్పాలంటే ఇతని తండ్రి ఖైబర్ బక్ష్ మర్రీ బలోచీల జాతీయవాద ఉద్యమానికి ఓ ముఖ్య ప్రేరణగా నిలిచారు. అతని కూమారుడి సారథ్యంలో ఈ బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ స్వయం పరిపాలన, ప్రత్యేక దేశం అనే డిమాండ్ తో పురుడు పోసుకుంది. ఈ సంస్థ ఆధునిక గెరిల్లా యుద్ధ తంత్రాలను పుణికిపుచ్చుకుంది. జనరల్ ముషారఫ్ సైనిక చర్యలు, బలోచ్ ప్రాంతంలో సైనిక స్థావరాలు ఏర్పాటు కావడం, బలోచ్ నేతలు, కార్యకర్తలు అదృశ్యం కావడం, హత్యలు కావించబడటం , పాక్ – చైనా ఆర్థిక కారిడార్ సీపెక్ లో భాగంగా గ్వాదర్ పోర్టు నిర్మాణం, గ్యాస్, గోల్డ్ వంటి సహజవనరులు తరలించడం, వీటిని ఖండిస్తున్న నవాబ్ అక్బర్ బుగ్టి హత్య తో బీఎల్ ఏ సంస్థ తన ఉద్యమాన్ని తీవ్రతరం చేసింది.పాక్ సైన్యం పైన, చైనా ప్రాజెక్టులపైన దాడులకు బీఎల్ ఏ దిగింది. ఇలా అంతర్జాతీయంగా బీఎల్ఏ బలోచిస్థాన్ దేశం ఏర్పాటు పై తన పోరాటం చేస్తూనే ఉంది. అవకాశం చిక్కినప్పుడల్లా పాక్ సైన్యం పైన, పాకిస్థాన్ లో బాంబులు పేల్చడం వంటి చర్యలతో తమ డిమాండ్ అంతర్జాతీయంగా చర్చ జరిగేలా పోరాటం చేస్తూనే ఉంది. ఈ సంస్థ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన మీర్ బలచ్ మర్రీ 2007లో నాటో దాడుల్లో మరణించారు. ఆ తర్వాత ఈ సంస్థను బషీర్ జెబ్ నడిపిస్తున్నారు. ఇది బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ కథాకమామిషు.

## ఆర్మీ స్పోర్ట్స్ ఇన్స్టిట్యూట్ లో సీట్ సాధించిన సహస్రకి సన్మానం

**మెట్ పల్లి :** మెట్ పల్లి శ్రీ విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం ఆధ్వర్యంలో సంఘ సభ్యుడు కుమార్తె మేడిచల్మే సహస్ర ఇటీవల పూణేలో నిర్వహించబడిన ఆర్మీ బాలికల స్పోర్ట్స్ కంపెనీ ర్యాలీలో పాల్గొని ప్రతిభ చూపి, ఆర్మీ స్పోర్ట్స్ ఇన్స్టిట్యూట్, ఆర్చరీ (విల్లువిద్య) విభాగంలో సీటు సాధించినందులకు గాను సంఘ అధ్యక్షులు కొండ మురళి, వారి కార్యవర్గము సంఘ భవనంలో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం సంఘ అధ్యక్షుడు కొండ మురళి మాట్లాడుతూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి మన రాష్ట్రం, దేశం తరఫున ప్రతిష్టాత్మకమైన పతకాలు సాధించాలని వారు కోరారు. ఈ ప్రతిభావంతురాలిని ప్రోత్సహించిన తల్లిదండ్రులను కుటుంబ సభ్యులను సంఘం తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొండ మురళి, కార్యదర్శి ఇంద్రాల ఈశ్వర్, ఎదులాపురం కుమార్, మద్దెనపల్లి స్వామి, గౌరవ అధ్యక్షులు కొడిమ్యాల వెంకటస్వామి, చుతహరి గజేంద్ర, భీష్మాచారి, మ్యాడపు అశోక్, గుగ్గిళ్ళ లక్ష్మణ్, సనుగుల మాణిక్యం, ఏలేశ్వరం రాజన్న, గడిపెల్లి భూమేశ్వర్, చంద్రగిరి రామకృష్ణ, గన్నారపు వంశీ, శంభోజి శ్రీధర్, మేడిచల్మే శంకర్, మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 'డుంబ్రిగుడ లైబ్రరీ"లో కబడ్డీ పోటీలు



**డుంబ్రిగుడ :** "డుంబ్రిగుడ లైబ్రరీ"లో కబడ్డీ పోటీలు డుంబ్రిగుడ శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా మంగళవారం ఇక్కడి గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి శెట్టి సునీత చిన్నారులకు కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 18 మంది చిన్నారులు పాల్గొన్నారు.విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో కూడా ముందంజ లో ఉండాలని ఆమె చెప్పారు.పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ముగింపు రోజున బహుమతులు ప్రధానం చేస్తామని ఆమె చెప్పారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది కమ్మిడి సుబ్బారావు పాల్గొన్నారు.డుంబ్రిగుడ శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా మంగళవారం ఇక్కడి గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి శెట్టి సునీత చిన్నారులకు కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 18 మంది చిన్నారులు పాల్గొన్నారు.విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో కూడా ముందంజ లో ఉండాలని ఆమె చెప్పారు.పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ముగింపు రోజున బహుమతులు ప్రధానం చేస్తామని ఆమె చెప్పారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది కమ్మిడి సుబ్బారావు పాల్గొన్నారు.

## సైనికుల సంకల్పానికి దైవ బలం తోడుండాలి

### -ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రమూకల ఆట కట్టించాం
### -సరిహద్దుల్లో సైనికుల పోరాటం స్ఫూర్తివంతం

జాతీయతను పెంపొందించే విషయంలో జనసేన పార్టీ ముందుంటుంది విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి నాదెండ్ల మనోహర్రు, శాసనమండలి విప్ పిడుగు హరిప్రసాద్ దేశ ప్రజలంతా భారత సైన్య పరాక్రమాన్ని చూశారు. అమాయకులైన 26 మంది పర్యాటకుల్ని పెహల్గాంలో పొట్టన పెట్టుకున్న ఉగ్రమూకల్ని తుద ముట్టించడమే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ ద్వారా శత్రువును బలమైన దెబ్బ కొట్టాం. ఈ కీలక సమయంలో దేశ ప్రజల ఐక్యత మరోసారి నిరూపితమైంద'ని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు అన్నారు. సైన్యానికి దేశ ప్రజలందరి మద్దతుతోపాటు, దైవ బలం మెండుగా ఉండాలని ప్రార్ధిస్తూ ఇంద్రకీలాద్రిపై దుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో మంత్రి శ్రీ మనోహర్ గారితో పాటు శాసనమండలిలో ప్రభుత్వ విప్ శ్రీ పిడుగు హరిప్రసాద్ గారు, జనసేన నాయకులు దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. తదుపరి వేదపండితులు ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆలయ వెలుపల మీడియాతో మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ"అమ్మవారి ఆశీస్సులు మన దేశ సైనికులకు తోడుగా ఉండాలని దుర్గమ్మకు పూజలు చేశాం. దేశ ప్రజల మనోబలంతో భారత సైనికులు ప్రతి అడుగు ముందుకు వేస్తూ ముష్కరులను తుద ముట్టించేలా చూడాలని ప్రార్థించాం. వర్తమాన రాజకీయాల్లో దేశం కోసం అందరిలో స్ఫూర్తి నింపుతూ, జాతీయతా భావాన్ని యువతలో తీసుకొచ్చేలా జనసేన పని చేస్తుంది. పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాలనుసారం జనసేన ఎమ్మెల్యేలు, నాయకులు, వీర మహిళలు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటకతోపాటు ఇతర రాష్ట్రాల్లో కూడా పూజలు చేస్తున్నారు. సైనికుల




సంకల్ప బలానికి దైవ బలం తోడుగా ఉండాలని అన్ని చోట్లా పార్టీ శ్రేణులు పూజల్లో పాల్గొంటున్నారు.అమాయకులైన పర్యాటకులను ఉగ్రవాదులు అన్యాయంగా పొట్టన పెట్టుకున్నారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని కూడా పాకిస్థాన్ ఉల్లంఘించి మళ్లీ కాల్పులకు తెగబడటం ఆ దేశ నిజ స్వరూపాన్ని బయటపెడుతోంది. మన భారత సైన్యం ఎలాంటి దాడిని అయినా దీటుగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉంది. పాకిస్థాన్ చర్యల వల్ల మరోసారి సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితి కనిపిస్తుంది. ఇలాంటి కీలకమైన సమయంలో దుర్గమ్మ అనుగ్రహం మన సైనికులకు ఉండాలని వేడుకున్నాం. గత ఏడాది ఎన్నికలు ఇదే సమయానికి జరుగుతున్నాయి. ఆ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారు. ప్రజల శ్రేయస్సు కోసం, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం కూటమి నేతలంతా కలిసి కట్టుగా ముందుకు సాగుతున్నాం. రాష్ట్ర ప్రజలకు అంకిత భావంతో పని చేసేలా వచ్చిన అవకాశాన్ని నిలబెట్టుకుంటాం. ఆలయాలతో పాటు చర్చిలు, మసీదుల్లో కూడా సైనికులకు అండగా ఉండేలా జనసేన నాయకులు ప్రార్థనలు నిర్వహిస్తున్నారు" అన్నారు.

## విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను సక్రమంగా అమలు చేయాలి: ఎస్పీ అఖిల్ మహాజన్

**అదిలాబాద్ :** మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి.సమాజంలో పోలీసు వ్యవస్థ కీర్తి ప్రతిష్టలు పెంపొందించాలా విధులను నిర్వర్తించాలిపోలీస్ స్టేషన్ రికార్డులను, సిబ్బంది పనితీరు పరిశీలన. సిబ్బంది ప్రతి ఒక్కరు కష్టపడుతూనిజాయితీతో విధులను నిర్వర్తించాలి అని సూచన.నేరెడిగొండ పోలీస్ స్టేషన్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ జిల్లా వ్యాప్తంగా విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. మంగళవారం నేరడిగొండ పోలీస్ స్టేషన్ సందర్శించి సిబ్బంది చేస్తున్న విధులపై పోలీస్ స్టేషన్లో నమోదు అవుతున్న కేసుల వివరాలను, కేసుల పరిశోధనపై చేసిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి పోలీసు కు కేటాయించిన గ్రామాన్ని సందర్శిస్తూ సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకుని అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, గుడుంబా, మట్కా, నిర్వహించకుండా చూడాలన్నారు. ఎలాంటి సమాచారమైనా నేరుగా సంబంధిత పోలీసు అధికారులకు అందించాలని తెలిపారు. సమాజంలో పోలీసు వ్యవస్థకు ఉన్నత స్థానాన్ని కల్పించే విధంగా విధులను నిర్వర్తిస్తూ ఆదిలాబాద్ జిల్లా పోలీసు కీర్తిని పెంపొందించాలన్నారు. పోలీస్ స్టేషన్లో ఉండే ప్రతి ఒక్క సిబ్బందికి సమానమైన విధులను కేటాయించేలా చూడాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ, ఫిర్యాదు వచ్చిన వెంటనే గ్రామానికి కేటాయించిన పోలీసు అధికారిని విచారణ నిమిత్తం కేటాయించి బాధితులకు సరైన సమయంలో న్యాయం చేకూర్చే విధంగా చూడాలన్నారు. పిటిషన్ మేనేజ్మెంట్ పై సిబ్బంది ప్రతి ఒక్కరికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. బ్లూ కోర్ట్, డైల్ 100 విధులను ప్రతివారం పర్యవేక్షిస్తూ మండల పరిధిలో ఎలాంటి మైనర్ డ్రైవింగ్,




ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు. మండలంలో ముఖ్యంగా గంజాయి లేకుండా ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది సమాజ శ్రేయస్సుకై కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. రాత్రిపూట గస్తీ నిర్వహిస్తున్న సమయంలో ఫింగర్ ప్రింట్ పరికరాన్ని ఉపయోగించి అనుమానితుల్ని, నేరస్థులను వేలిముద్రలను సేకరించి పరిశీలించాలని తెలిపారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితులకు సి ఈ ఐ ఆర్ ద్వారా ఫిర్యాదులను నమోదు చేస్తూ బాధితులకు భరోసాని అందించాలని తెలిపారు. ప్రతి ఒక్క సిబ్బంది కష్టపడుతూ నిజాయితీతో విధులను నిర్వర్తించాలని సూచించారు. సిబ్బంది కి ఎలాంటి సమస్యలున్న తెలియజేయాలన్నారు. నూతన సిబ్బంది సీనియర్ల వద్ద పోలీస్ స్టేషన్లో ఉండే విధులను రికార్డుల నిర్వహణను నేర్చుకోవాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న కేసులను త్వరగా దర్యాప్తు పూర్తి చేసి కోర్టుల నందు చార్జిషీటు దాఖలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎ ఎస్పి కాజల్ సింగ్, ఇచ్చోడ సిఐ ఈ భీమేష్, నేరడిగొండ ఎస్సై ఎల్. శ్రీకాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌పై ఈటల బూతులు కాంగ్రెస్ ఫైర్

**హైదరాబాద్ :** ఈటల రాజేందర్‌కు కోపం వచ్చింది ఆ కోపం ఎవరి మీదో కానీ ప్రతిపక్ష నేతగా హక్కు ఉందని ఆయన సీఎం రేవంత్ రెడ్డిని తిట్టేశారు. నిజంగానే తిట్టేశారు ఇప్పుడు రాజకీయాల్లో విమర్శలు, తిట్లకు పెద్దగా తేడా లేకపోయింది. ఆ గీత కనిపించ కుండా రాజకీయంగా విమర్శించుకుంటున్నారు. కానీ ఈటల మాత్రం రేవంత్ రెడ్డి విషయంలో విమర్శలకు, తిట్లకు గీత స్పష్టంగా కనిపించేలా బూతులందుకున్నారు. వీలైనంత సౌమ్యంగా ఉండే ఈటల రాజేందర్ లో ఇంత ఫ్రస్ట్రేషన్ ఎందుకు వచ్చిందో కానీ ఆయన నోటి వెంట ముఖ్యమంత్రి పై వచ్చిన మాటలు కాంగ్రెస్ నేతలకు చురుకు పుట్టించాయి. దీంతో ఆయన ఇంటిని యూత్ కాంగ్రెస్ నేతలు ముట్టడించారు.అయినా ఈటల రాజేందర్ ఏ మాత్రం తగ్గలేదు. ఈటల రాజేందర్ పై కాంగ్రెస్ నేతలంతా విరుచుకు పడుతున్నారు. తాము ఒక్క విజిల్ వేస్తే చాలని ఈటలకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ మాస్ వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్ హయాంలో చేతకాని, దద్దమ్మ మంత్రులుగా ఉన్న మీకు సీఎం రేవంత్ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. బీఆర్ఎస్ నుంచి తన్ని తరిమేస్తే బీజేపీలోకి వెళ్లారు, ఇప్పుడు బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి రాక పోవడంతో మళ్లీ బీఆర్ఎస్ వైపు ఈటల చూస్తున్నారని అందుకే రేవంత్ రెడ్డిని తిడుతున్నారని మండిపడ్డారు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో పాటు జగ్గారెడ్డి కూడా ఈటలపై మండిపడ్డారు. తాము తిరిగి తిడితే తట్టుకోలేరని హెచ్చరించారు.ఈటెల రాజేంద్ర మీరు కమ్యూనిస్టు భావాజాలం ఉండి బీజేపీలోకి వెళ్లారని బీజేపీలో లెఫ్ట్ వింగ్ నుంచి రైట్ వింగ్‌కు పోవడం వల్ల మీ మెదడు దొబ్బినట్లు ఉందని చామల కిరణ్ మండిపడ్డారు. ఏదో అధ్యక్ష పదవి ఇస్తారని రాష్ట్రాన్ని ఎలగబెట్టి సీఎం అవుదామని పిచ్చి ఆలోచన నడవడం లేదు, బీజేపీ సీనియర్ నాయకులు మిమ్మల్ని ముందుకు వెళ్లనివ్వడం లేదన్నారు. మీ సమస్య అంతా బీజేపీ పార్టీలో ఉంది. సీఎం రేవంత్ రెడ్డిని తిడితే పదవులు వస్తాయని భ్రమిస్తున్నారని మండిపడ్డారు.

## తిరుమల శ్రీవాణి దర్శన టికెట్లకు తగ్గిన డిమాండ్

**తిరుమల :** శ్రీవాణి దర్శన టికెట్లకు గత వారం నుంచి స్పందన తగ్గింది. ఆరు రోజుల్లో 4113 టికెట్లు మిగిలిపోవడం గమనార్హం.తిరుమలలో శ్రీవారి దర్శనం కోసం రోజూ వేలాది మంది భక్తులు పోటీపడుతుంటారు. సాధారణ సర్వదర్శనం నుంచి రూ.300 ప్రత్యేక దర్శనానికి, వీఐపీ బ్రేక్ దర్శనానికి, ఆర్జిత సేవలతో పాటు శ్రీవాణి ట్రస్ట్ దర్శన టికెట్లు కూడా భక్తులకి అందుబాటులో ఉంటాయి. అయితే ఇటీవల శ్రీవాణి ట్రస్ట్ టికెట్లకు ఆశించినంత స్పందన లేకపోవడం ఇప్పుడు చర్చకు దారి తీసింది.టీటీడీ ప్రతిరోజూ సుమారు 1500 శ్రీవాణి దర్శన టికెట్లను విడుదల చేస్తుంటుంది. కానీ గడచిన ఆరు రోజులలో కలిపి 4113 టికెట్లు బుక్ కాకుండా మిగిలిపోయాయి. గతంలో ఈ టికెట్లకు మంచి క్రేజ్ ఉండేది. భక్తులు ముందుగానే బుక్ చేసుకోవడం వల్ల, ఈ టికెట్ల కోసం తిరుపతి ఎయిర్‌పోర్టులోనూ, తిరుమలలోనూ కౌంటర్లు ఏర్పాటు చేసిన సందర్భాలు ఉన్నాయి.



కానీ ఇప్పుడు పరిస్థితి భిన్నంగా మారింది.శ్రీవాణి ట్రస్ట్ టికెట్ పొందాలంటే భక్తులు ముందుగా ట్రస్ట్‌కు రూ.10,000 విరాళంగా చెల్లించాలి. తర్వాత రూ.500 అదనంగా చెల్లించి దర్శన టికెట్ పొందే అవకాశం ఉంటుంది. ఈ విధానం ద్వారా టీటీడీకి విరాళాలు అందగా, భక్తులు ప్రత్యేక దర్శనం పొందే అవకాశం లభించేది. అయితే, ఇప్పుడు టికెట్లు మిగిలిపోతుండడం చూసి టీటీడీ కూడా ఆశ్చర్యపోతుంది.

Edited, Published and Owned by **Ramancharla Srikanth** & Printed by **V. Raj Kumar** at **RK PRINTERS**, # 1-7-210/2, Kamala Nagar, Opp ECIL Bus Stop, ECIL, Hyderabad, Telangana - 500062 & Published from Sri Lakshmi Narsimha Colony, Flat No.106. Balaji Nagar, Kapra, Medchal Dist., Telangana - 500087. **RNI No.: TELTEL/2023/90269**. Editor: **RAMANCHARLA SRIKANTH**, Mob: **9963708331**, Email: telanganashaan331@gmail.com